


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 17 ఫిబ్రవరి 2025 2 పేజీలు




# అక్రమ ఇసుక రవాణా ఆపేదెలా?





**సూర్య బిచ్కుంద**

అనుమతుల్లేకుండా ఒకరు.. అనుమతుల పేరుతో మరికొందరు పట్టపగలే సహజవనరులను దోచుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద, మద్నూర్, డోంగ్లి, బీర్కూర్ తదితర మండలాల్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు చూసీచూడ నట్లుగా వ్యవహరిస్తుండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఈ మండలాల్లో ప్రవహించే మంజీరా నది ఒడ్డున నుంచి నిర్విరా మంగా ఇసుక దోపిడీ జరుగుతోంది. ఇక్కడ నుంచి జహీరాబాద్, బీదర్, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు లారీల ద్వారా అదేవిధంగా దగ్గరి ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్నారు. కొన్ని నెలలుగా ఇసుక దందా మూడు 'పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతోంది. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా మొదలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి.

- పట్టపగలే సహజవనరుల దోపిడీ
- రాజకీయ చదరంగంలో బలవుతున్న అధికారులు
- మాటలో మాయా.. చేతలో ఛాయా..

2లో

## ఘనంగా అంబరీశ్వర స్వామి ఉత్సవాలు

### - పాల్గొన్న అశేష భక్తులు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో అంబరీశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు పూజా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఆలయంగా అంబరీశ్వర స్వామిని ఆలయం నిర్మించడంలో దాతల సహకారంతో గ్రానైట్ రాయితో నిర్మించిన ఆలయం వందేళ్లుగా చెక్కుచెదరగా ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి తెలిపారు..అంబరీశ్వర ఆలయం వద్ద తండోపతండాలుగా ప్రజలు వచ్చి ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. చక్కటి వాతావరణంతో ఆలయ వార్షికోత్సవాలు మూడో రోజు ఘనంగా నిర్వహించారు.. ఆలయ అర్చకులు జంగం శివకుమార్ ప్రవీణ్ గ్రామ పురోహితులు రమేష్ జోషి మరియు వేద పండితులు శ్యాంప్రసాద్ శర్మ రాఘవేంద్ర శర్మతో పాటు ఇతర వేద పండితులు ఆధ్వర్యంలో వివిధ ఆత్మీయ కార్యక్రమాలు చేశారు.వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం రోజు విగ్రహ ప్రతిష్టాప గతస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాలు మరియు మంగళవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు అగ్గి గుండాల కార్యక్రమం ఉంటుందని భక్తులు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఆలయంలో ఒకటి అంబరీశ్వర స్వామి ఆలయం భూంపల్లి లో వెలిసింది దాతల సహకారంతో నిర్మాణం పూర్తి చేసుకొని ఐదు రోజులపాటు అంబరీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి గ్రామస్తులు తెలిపారు. ఇంకా రెండు రోజులపాటు (మిగతా 2లో)



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

## ఫైనల్ లిస్ట్ రిలీజ్ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య - మోపాల్**



నిజామాబాదు జిల్లా లోని టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికల ఓటర్ల ఫైనల్ లిస్ట్ జిల్లా కలెక్టర్ రాజీవగాంధీ హన్మంత్ రిలీజ్ చేశారు.మొత్తం టీచర్ ఓటర్లు 3,751కాగా, అందులో పురుషులు, 2,176, మహిళా ఓటర్లు 1,575ఓటర్లు ఉన్నారు. ప్రతి మండల కేంద్రములో వారి కోసం 33పోలింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల మొత్తం సంఖ్య 31,574,కాగా అందులో పురుషులు 19,993,న మహిళలు 11,581 మంది ఉన్నారు. 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 27 జరిగే పోలింగ్ ఫైనల్ లిస్ట్ లో ఓటర్లే ఓటు హక్కును (మిగతా 2లో)

## విగ్రహా ప్రతిష్ఠకు ముస్తాబైన ఉమామహేశ్వరాలయం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమామహేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆలయాన్ని ముస్తాబు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యుడు మద్ద లింగం తెలిపారు. ఈనెల 19వ తేదీ బుధవారం నుండి 21వ తేదీ శుక్రవారం వరకు ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావాలని ఆయన కోరారు.



# అక్రమ ఇసుక రవాణా ఆపేదెలా?

**సూర్య బిచ్కుంద**

నది ఒడ్డున పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా రవాణా చేస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ అక్రమార్కులకు మాటలతో మాయా అదేవిధంగా చేతులతో ఛాయా చూపించే ఓ కొత్త హస్తం వెనకేసుకు వస్తోందని అధికార పార్టీకి చెందిన వారే గుసగుసలాడుకోవడం విడ్డూరంగా ఉంది.

## అధికార పార్టీ నేతల అండ

గ్రామ, మండల స్థాయిలోని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఇసుక రవాణాలో భాగస్వాములవుతున్నారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వారిపై అధికార పార్టీ నాయకుల నుంచి బెదిరింపులు వస్తున్నట్లు సమాచారం. పర్మిషన్ లేకున్నా ఇసుకను



తరలిస్తున్నారని ప్రశ్నిస్తే, అధికారుల అండదండలు ఉన్నాయని, ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అంటూ ఎదురు దాడికి దిగుతున్న సందర్భాలు ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఇంత జరుగుతున్నా బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్, అదేవిధంగా మైనింగ్ ఏడీ గట్టి చర్యలు తీసుకుంటున్నా అక్రమ ఇసుక రవాణా మాత్రం నిలువరించలేకపోతున్నారు. గత వారంలో అక్రమార్కులు రెవెన్యూ శాఖ సిబ్బందిపై దాడులు చేసి జారుకున్నా సందర్భాలు ఉన్నాయి. స్థానిక రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు ఉత్తుత్తి చర్యలు తీసుకోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అంతేగాకుండా రెవెన్యూ పోలీసు శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కొసమెరుపు. పట్టపగలే అతివేగంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇసుక దందాకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. కాగా కేవలం 5 సంవత్సరాల పాటు ఉండే రాజకీయ నేతల మాటలు విని మేం సతమతమవుతున్నామని ప్రభుత్వ అధికారులు గుసగుసలాడుకోవడం గమనార్హం. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొవడం మంచిదేనని సామాన్య ప్రజలతో పాటు మంజీరా నది ఒడ్డున ఉన్న రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కూలిన స్కూల్ ప్రహరీ గోడ

**సూర్య - మోపాల్**

వర్షకాలం లో కురిసిన భారీ వర్షాలకు గోడలు నాని మండలంలోని మోపాల్ జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల ప్రహరీ గోడ కూలి పోయింది.పట్టించు కునే వారు కారువయ్యారని విద్యార్థులు తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రహరీ గోడ కూలిపోవడంతో పాములు, విషా పురుగులు పాఠశాలలోకి ప్రవేశిస్తున్నాయని విద్యార్థి తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. కూలి పోయిన ప్రహరీ గోడను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను కోరుతున్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన మలని ప్రమోద్ అనె యువకుడు రెండు రోజుల క్రితం మృతి చెందగా, నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పైల విక్రమ్ రెడ్డి మూడు వేల రూపాయలు, కొప్పుల శ్రీకాంత్ 25 కిలోల బియ్యాన్ని ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమోద్ అకాల మరణం చెందడం తమను ఎంతో కలచివేసిందని, అతని పిల్లల చదువులకు భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివగారి వంశీరెడ్డి,పవన్ రెడ్డి, రాహుల్ రెడ్డి,సంకీర్తన్ రెడ్డి, రిశాంక్ రెడ్డి భాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**- తపస్ జిల్లా శాఖ డిమాండ్**

**సూర్య కామారెడ్డి**

సమగ్ర శిక్ష ఉద్యోగులు (%బాూూ%) కేజీబీవీ ఉపాధ్యాయులకు వారి న్యాయమైన కోరికలు మరియు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం గత 29 రోజులు ధర్నా కాలానికి వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు పులగం రాఘవరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భనేకర్ సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేక రామ చందర్, లక్ష్మీపతి, భాస్కరాచారి, సంతోష్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన సీఎం సోదరుడు

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2025 వ సంవత్సరం క్యాలెండరు తన నివాసంలో ఆదివారం రోజున రాష్ట్ర,ముఖ్యమంత్రి రేవంతరెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ,ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ఉద్యోగులకు, తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా నిరుద్యోగులుగా వున్న ఏకైక జాతి అని ఇందు కోసం యువతకు స్కిల్స్,డెవలప్మెంట్ కోసం.. స్కిల్క్ యూనివర్శిటీ నీ ఏర్పా టు చేశామన్నారు. అత్యధికంగా చేరి లబ్దిపొందాలన్నారు.. ముధి రాజ్ లకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్ ,రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్,ధనరాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జంగయ్య ముదిరాజ్, %ఎఱ% లు నర్సింగ్,ముదిరాజ్ భాస్కర్ ముదిరాజ్,%ంఱ% కృష్ణమూర్తి ముదిరాజ్, కోశాధికారి మహేష్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సగృహం వద్ద నేడు ఉదయం 10:30కు వద్ద తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెట్లు నాటే కార్యక్రమాన్ని కామారెడ్డి మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి ఇంచార్జ్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి పట్టణ సభ్యులు మాజీ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన విభాగం నాయకులు, బీసీ నాయకులు, మహిళ నాయకులు, మైనార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని తెలిపారు.

# బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతికి ఘన సన్మానం

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ ను ఆదివారం బానాపూర్ ముది రాజ్ సంఘం సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బాణాపూర్ బిజెపి బూత్ అధ్యక్షుడు దాసరి సాయిలు మాట్లాడుతూ బిజెపి పార్టీ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని గుర్తించి బిజెపి మండల అధ్యక్షుడిగా ముదిరాజులకు అవకాశం కల్పించడం సంతోషకరమైన విషయం అన్నారు. మండలంలోని ఎక్కువ శాతం ముదిరాజులందరం బిజెపి పార్టీకి సహకరిస్తామని తెలిపారు.స్థానిక సంస్థల్లో ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డ్ మెంబర్లుగా గెలిపించుకొని ముదిరాజుల సత్తా చాటుతామని పేర్కొన్నారు.బిజెపి మండల అధ్యక్షుడిగా ముదిరాజ్ ను నియమించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాయని శ్రీకాంత్ ముదిరాజ్,దాసరి సాయిలు ముదిరాజ్, దూరిశెట్టి రవి ముదిరాజ్,ముదాం శేఖర్ ముదిరాజ్, పాల్గొన్నారు.

# ఘనంగా అంబరీశ్వర స్వామి ఉత్సవాలు

(మొదటి పేజి తరువాయి)

ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి తెలిపారు భక్తులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫైనల్ లిస్ట్ రిలీజ్ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

వినియోగించు కోవాలని తెలిపారు.

## ఎమ్మెల్సి,ఎన్నికల - పోలింగ్ కేంద్రాలు 81

జిల్లాలో ఈ నెల 27న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు ఏర్పాటు పూర్తి చేసినట్లు కాలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రులు 48,ఉపాధ్యాయులు 33. పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జిల్లాలో మొత్తం 31,574 ఓట్లు ఉండగా 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మొత్తం 3.751 ఓట్లు ఉండగా 33పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఎన్నికల అధికారులను శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.



# రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

**- రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి**

**సూర్యముప్కల్**

రాష్ట్రంలో ఎర్రజొన్న, పసుపు సాగు చేసిన రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్, రాష్ట్ర కిసాన్ ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి ఆదివారం రోజు ఉదయం రాష్ట్ర రైతు కార్యాచరణ నాయకులు ప్రభాకర్ తో కలిసి విలేక రుల సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి, కిసాన్ ఖేత్ అధ్యక్షులు బద్దం సాగర్, టౌన్ అధ్యక్షులు ముస్కు మోహన్, డీసీసీ ఉపాధ్యక్షులు సుంకరి రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఏలేటి మల్లారెడ్డి, లోక సుభాష్, ప్రశాంత్ రెడ్డి, అబ్రార్, ముస్కు శ్రీను, పోల ప్రవీణ్, కిషోర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించెల ప్రచారం నిర్వహించాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్**

**సూర్యలింగంపేట్**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించెల ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారాగౌడ్ కార్యకర్తలకు దశ నిర్దేశం చేశారు.లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో లింగంపేట్ మండల కమిటీ నాయకులు కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లా డుతూ ప్రతి గ్రామంలో గ్రాడ్యుయేట్,టీచర్ల ఓటర్ దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి 55 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు.ఈ. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు,కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎల్లమయ్య, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్, అశోక్, బైరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, నాయకులు కౌడ రవి,కాసిం,తదితరులు పాల్గొన్నారు.

